*వ్యక్తుల గుణాలకూ, ప్రవర్తనకూ కారణం పుట్టుకలో వుంటుందా? పెంపకంలో వుంటుందా?*

**అక్కయ్యతో షాపింగంటే నాకు మహా యిష్టం. అక్కయ్య సెలెక్షన్ చాలా బాగుంటుంది. పైగా అక్కయ్యతో వెళితే మరో లాభం ఏమిటంటే నేను కొనుక్కున్న విశాఖ, తనూ ఏవో ఒకటి కొని పెడుతుంది. అక్కయ్యకి నేనన్నా, తమ్ముడన్నా ప్రాణం. అసలు అక్కయ్య అందరినీ ప్రేమిస్తుంది. అయితే చిన్న చిక్కుంది. అందరూ న్యాయమూ, ధర్మమూ, నీతీ, భీతి కలిగి వుండాలి. వారిలో ఈ గుణాలు ఏమాత్రం లోపించినా ఇంక అక్కయ్య వాళ్ళ మొహం చూడదు.**

దీపావళికి బట్టలు కొనుక్కోవాలని గబగబా తయారై అక్కయ్య వాళ్ళింటికెళ్ళాను. అక్కయ్య మేడమీది వరండాలో నుంచుని వుంది. నన్ను చూడగానే "షాపింగా?" అంది నవ్వుతూ. "అవును. ఎలా కనిపెట్టావ్?" అన్నాను ఆశ్చర్యంగా. "నీ మొహంలో ఆ సంతోషంచూసి, అంత సంతోషం నీకు షాపింగప్పుడే వుంటుంది" అంది గలగలా నవ్వుతూ. నేనూ నవ్వేశాను, పట్టుపడిపోయినందుకు బిక్కమొహంపెట్టి.


"ఉండు. అయిదు నిమిషాల్లో తయారయి వొస్తాను" అంటూ లోపలికెళ్ళింది

అంతలోనే వొచ్చింది "చిత్రా.... చిత్రా...."అని హడావుడిగా కేకలేసుకుంటూ మాధురి

"ఏమిటే ఆ హడావుడి? ఎప్పుడొచ్చినా, శ్రావణ మేఘంలా, ఉరుములూ, మెరుపులతో వస్తావ్! ఏమిటే చెప్పు. ఈ హడావుడికి కారణం" అంది నవ్వుతూ చిత్ర.

"ఇంకానయం! పిడుగులా వస్తాననలేదు" అంది మాధురి. ఇద్దరూ నవ్వుకున్నారు.

మాధురి సోఫాలో కూర్చుని కర్ చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ, "నీకు తెలుసా? శాలినికూతురు పెళ్ళట" అంది.




సామెత. అన్నం పెట్టినవాడి ఇంటికే కన్నం వేసినట్లు.

"ఏమిటీ మంజరికి పెళ్ళి కుదిరిందా?"

"ఊఁ.... పిల్లాడు ఎమ్. బి. ఎ. చదివాడు. ర్యాలీస్ ఇండియాలో ఆఫీసరు. అందగాడు"

"అదిసరే. శాలిని నాకు చెప్పనేలేదే!" అంది చిత్ర

"చెబుతుంది. నాకు సడన్‌గా నిన్న 'బాంబే డయింగ్ షోరూం'లో కనిపించింది. అప్పుడు చెప్పింది. మొన్ననే సెటిల్ అయిందిట. పెళ్ళి అక్టోబరులోట."

"పోనీలే. సంతోషం" అంది చిత్ర కాఫీ కప్పుల్లో పోస్తూ.

"అది సరే! పిల్లాడు పిసలైన అయ్యంగార్ల బ్బాయి! పేరు శ్రీధరన్!" ఫొటో చూపించింది మాధురి.

"బాగున్నాడు" అంది తదేకంగా చూస్తూ చిత్ర. "ఇంతకీ దీని అదృష్టం! పెట్టి పుట్టింది. అందుకే శాలినికి బిడ్డయింది!" అంది మాధురి మెల్లిగా కాఫీ సిప్‌చేస్తూ.

"ఏం? మంజరికేం తక్కువయిందని? అందమూ, ఐశ్వర్యమూ.... అన్నేళ్ళు విదేశాల్లో పెరిగినా, మనమూ, మన దేశమూ అన్న మమకారమూ, లక్షణంగా అన్ని పనులూ చేసుకునే నిరాడంబరతా, తెలివితేటలూ. అసలు దానికన్న శాలిని అదృష్టవంతురాలు. కట్టుకోబోయే భర్త అదృష్టవంతుడు" అంది చిత్ర ఉపన్యాస ధోరణిలో.

మాధురి పకపకా నవ్వింది.

"ఏం? ఎందుకు నవ్వుతున్నావ్? నేనన్న దానిలో తప్పేముందని?" అంది చిత్ర.


మాధురి చెప్పడం మొదలెట్టింది. "చిత్రా! శాలినితో నీ పరిచయం. వాళ్ళు ఇండియా కొచ్చాకే కానీ, నేనూ శాలినీ క్లాస్‌మేట్స్‌ము. ఆ సంగతి నీకు తెలుసు కదా!"

"అవును! అది వేరే చెప్పాలా! తెలిసిందేగా!" అంది చిత్ర.

"వినూ! .... శాలినికి పెళ్ళయి పదేళ్ళు దాటినా, పిల్లలు పుట్టలేదు. ఇండియాలోనే కాదు. మొత్తం అమెరికాలోని డాక్టర్లందరి చేతా, పరీక్షచేయించుకున్నాక తెలింది వాళ్ళకి పిల్లలు పుట్టే అవకాశం లేదని."

చిత్ర కుతూహలంగా వింటోంది.

"అప్పుడు శాలినీ, రంగనాథ్ ఇండియా కొచ్చారు. 'మురళీకృష్ణ హోమ్‌కెళ్ళి' పిల్లల కోసం చూశాం. ఉయ్యాల్లో ఒక పాప. సుమారు అయిదు నెల లుంటాయి. నవ్వుతూ పడుకుంది. మా దృష్టి ఆ




అమ్మాయిమీద పడింది.

"ఈ పాప కావాలి" అంది శాలిని.

"ఈ పాప నాలుగు నెలల క్రితం మాకు సికింద్రాబాదు స్టేషన్‌లో ఎవరో వాదిలేశారని పోలీసులు తీసుకొచ్చి ఇచ్చారు. పాత గుడ్డల్లో చుట్టి పారేసిన ఈ పాపకి, కొనఊపిరి ఇంకా వుంది. వెంటనే మా డాక్టర్‌ని పిలిపించాం, ఆక్సిజన్ ఇచ్చాడు. ఏవేవో మందులు రాసిచ్చాడు. పాపకోలుకుంది." చెబుతోంది అక్కడి ఇన్‌చార్జ్ మేడమ్ జోసఫ్. మా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నిండుప్రాణాలతోవున్న పసికూనలని, వాళ్ళు చేసిన నేరానికో, లేక పెంచలేని దరిద్రానికో, అలా పారేసిపోవడం దారుణం అనిపించింది. ఏ పాపమూ తెలియని ఆ పాప ఉయ్యాల్లో నవ్వుతోంది. శాలిని ఆ పాపని ఎత్తుకుంది

"చూడండీ .... ఇక్కడి నుంచి మీరు అమ్మాయిని తీసుకెళ్ళడానికి కొన్ని రూల్స్ వున్నాయి. అవి మీకు సమ్మతమయితేనే పాపనిస్తాం" అంది మేడమ్ జోసఫ్.

"ఏమిటవి?" అడిగారు రంగనాథ్‌గారు

"ఈ పాపని మేము కన్నబిడ్డలాగా చూసుకుంటాం ఏ కొరతా రానివ్వకుండా. మా ఆస్తిపాస్తులమీద హక్కు ఆ పాప కుంటుంది. ఆ బిడ్డ భవిష్యత్తు తీర్చి దిద్దే బాధ్యతా, అంతా సక్రమంగా నిర్వహిస్తాం. ఒకవేళ ఈ బిడ్డను పెంచుకున్నాక మాకు బిడ్డలు కలిగినా ఈ పాపకి ఏ అన్యాయమూ చెయ్యం. ఆ బిడ్డతో సమానంగా చూస్తాం" అదీ పత్రం దాన్ని వకీలు ద్వారా సమర్పించాలి.

"కావాలని మనసుపడి పెంచుకున్నాక సరిగ్గా ఎందుకు చూసుకోమండీ? ఏమిటీ పిచ్చి రూల్సు? పైగా మీకు ఒకవేళ పిల్లలు పుట్టినా, ఈ బిడ్డని సరిగ్గా చూసుకుంటాం. ఈ మాటకి అసలుఅర్థంలేదు పిల్లలు ఇక పుట్టరు అని అన్నిచోట్లా రుజువయ్యాకేకదా, పెంచుకోడం కోసం రావడం" అన్నాను విసుగా, అర్థంలేని రూల్సుని విసుక్కుంటూ నేను.

మేడమ్ జోసఫ్ శాంతంగా చెప్పింది.

"సారీ .... మీకు కోపం వచ్చిందేమో! కానీ, ఈ రూల్సు వూరికే పెట్టలేదు. కొంతమంది వుత్సాహంతో పిల్లల్ని పట్టుకుపోతారు పెంచుకుంటాం అని. తీరా వెళ్ళాక బంధువులూ, స్నేహితులూ ఎవరైనా దుర్బోధచేస్తే, అంటే, "ఎవరికి పుట్టారో ఏమిటో, అటువంటివాళ్ళనితెచ్చి పెంచితే మీ బిడ్డలై పోతారా" వంటి మాటలు విని పిల్లల్ని హింసించడం చేస్తుంటారు. కొందరు అతి గారాబం చేసి పిల్లలు మొండిగా, బండగా తయారైతే, మళ్ళీ కులగోత్రాలు లెక్కపెడుతూ 'ఏ మొండి ఘటాలకి పుట్టిన వాళ్ళో, మా ప్రాణాలు తీస్తున్నారు' అంటూ, నువ్వు మా బిడ్డవి కాదని, మాటల్లో పదే పదే చెబుతూనే వుంటారు. మరికొందరు దుర్మార్గులు మొగపిల్లలని

# నమ్మజాలగలరా?



## వందల కోట్ల రూపాయల మంచం

రాజుల సొమ్ము రాళ్ళ పాలన్నట్టు, రాజులు ఏం చేసినా అది ఘనంగానే చేసేవారు! మొగలాయి చక్రవర్తులు కళా



ప్రియులు! వాళ్ళ కళాప్రియత్వానికి మరో ఉదాహరణ 'నెమలి సింహాసనం'! అప్పట్లో (19వ శతాబ్దం నాటికే) ఈ నెమలి సింహాసనం విలువ మూడు వందల లక్షల డాలర్లు! నాదిర్‌షా ఈ నెమలి సింహాసనాన్ని తన సింహాసనంగా వాడు కున్నాడు! ఈయన తరువాత ఆ నెమలి సింహాసనం 'ఫాల్ అలీషా' అనే చక్రవర్తికి లభించింది! ఆయన ఈ సింహాసనాన్ని తన ప్రియురాలు టాస్ ఖానూమ్ అనే అందాల భామామణికి విశ్రాంతి తీసుకోడానికి పడుకునే మంచంగా ఉపయోగించడానికి అనుమతిస్తూ బహూకరించాడు. కాబట్టి 'టాస్ ఖానూమ్' మహారాణి విశ్రమించిన ఆ మంచం విలువ వందల కోట్ల రూపాయలన్నమాట!

— బీబీ జాన్

దొంగలుగానూ, ఆడపిల్లల్ని వ్యభిచారిణులుగానూ తయారుచేసి వ్యాపారం చేస్తూంటారు. ఇవన్నీ కూడా బాధాకరమైన విషయాలే. ఒక్కొక్కప్పుడు అదృష్ట వశాత్తూ ఈ పిల్లల్ని పెంచుకున్నాక, వారికి పిల్లలు కలిగితే సవతి తల్లికన్న హీనంగా చూస్తారు వీళ్ళని. ఈ పాట్లు పడలేక, ఇళ్ళ నుంచి పారిపోయి, నాఅన్న వాళ్ళు లేక వీళ్ళుపడే బాధలు, ఇన్నీ అన్నీ కావు. దొంగలుగానూ, నీచులుగానూ తయారయి వాళ్లు నష్టపోతారు. సమాజాన్ని నష్టపరుస్తారు.




దనికి ఎవరు బాధ్యులు? మా దగ్గరే వుంటే మేమే ఏదో దారి చూపిస్తాం. అంతేగానీ, పెంచుకుంటాం అని ఏదో ఒక వ్యామోహంలో తీసికెళ్ళి, ఆ తరవాత బాధ్యత లేకుండా వుండడం అన్యాయం. అందుకే మేము ఈ రూల్సు ప్రవేశపెట్టి లాయరు ద్వారా పాపల్ని పెంపకానికిస్తున్నాం. బుద్ధి తెలిసి పాపలు వారికి అన్యాయం జరుగుతున్నట్టు కంప్లయింటుచేస్తే, లాయరుద్వారా మేము వారికి రక్షణ కల్పించడమే కాకుండా అలా చేసినవారిని మేము శిక్షిస్తాం. క్షమించండి. అందరూ అలా వుంటారని కాదు. కానీ అలా వున్నవాళ్ళతోనే ఈ గొడవంతా. అలా కాక పువ్వుల్లాపెంచి, మంచి మంచి డాక్టర్లుగా, లాయర్లుగా తయారుచేసి, కన్నబిడ్డలకన్న ఎక్కువగా చూసుకున్న మహానుభావులూ లేకపోలేదు.' అంది ఆమె.

ఆమె మాటలు వింటూంటే, హృదయం బద్దలై పోయింది. నిజమే! ఆమె చెబుతూన్న ప్రతి అక్షరమూ, పరమ సత్యం అనిపించింది. అంతలో లాయరుగారు వచ్చారు. ఫార్మాలిటీస్ అన్నీ అయిపోయాక పాపని శాలిని చేతిలో పెట్టారు. "పాపని గుండెలకిహత్తుకునిఆమె కారులో కూర్చున్నవైనం, పురుడుపోసుకుని బిడ్డనింటికి తీసుకొస్తున్న బాలింతరాలిలా అనిపించింది నాకు" చిత్ర నమ్మలేనట్టు కళ్ళప్పగించి చూస్తోంది. అంతలో కూరలవ్వ వచ్చింది 'అమ్మగోరూ కూరలండి' అంటూ.

"ఏమేం తెచ్చావో అన్నీ వేసేసివెళ్లు" అని చెప్పేసి "ఆఁ.... చెప్పు మాధురీ" అంది చిత్ర.

ఆ తరవాత, రంగనాధ్ శాలినీ, బజారు కెళ్ళి పాపకోసం గౌన్లూ, బేబీసోప్స్, బేబీపౌడరూ, టవల్స్ కొనుక్కొచ్చారు. నేనీలోపల పాపకి స్నానం చేయించి ఉంచాను. కొత్తబట్టలు తొడిగి, కళ్ళకి కాటుకపెట్టి, తలదువ్వి, బుగ్గన దిష్టిచుక్క పెట్టి, ఆ రోజంతా దాన్నొక బొమ్మను చూసినట్టు చూశాం. ఒకళ్ళు మార్చి ఒకళ్ళు ఎత్తుకున్నాం. ఆ తరువాత మంచి రోజు చూసి, అమ్మవారిగుడికెళ్ళి 'మంజరి' అనే పేరు పాపకి పెట్టి, అర్చన చేయించారు. ఈ సంగతి ఎవ్వరికీ తెలీదు. మాలాంటి మరీ క్లోజ్ ఫ్రెండ్స్‌కి తప్ప ఆ తరవాత పది పదిహేను రోజులకే వాళ్ళు అమెరికా వెళ్ళిపోయారు. తిరిగొచ్చేసరికి అయిదు సంవత్సరాలు

వాటింది వాళ్ళు పెంపుమీద ఇండియా లావటానికి.

"ఈ పాప మీ పాపేనా ?" అడిగేవారు కొందరు.

"అవును" శాలిని జవాబు.


"అక్కడ పుట్టిందా ?"

"అవును."

"ఎవరి పోలికా?"

"దాని పోలిక దానిదే."

"మంజరి మాటలు, చేతలు, మమ్మల్ని ఆశ్చర్యంలో ముంచేసేవి. అఖండమైన తెలివితేటలు" అంటూ మురిసిపోయేది శాలిని. శాలిని మెడచుట్టూ చేతులు వేసి, వీపు మీద ఎక్కి కూర్చుని ఎంత అల్లరి చేసేదో మంజరి ! శాలిని కోసంగా ఒక్క



ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# 1982 దుర్మతి సంక్రాంతి కథల పోటీ

## రూ. 3,000/- బహుమతులు

దుర్మతి, 1982 సంక్రాంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలూ, రచయిత్రులూ సంక్రాంతి కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసినదిగా కోరుతున్నాము.

**మొదటి బహుమతి రూ. 1,500/-**
**రెండవ బహుమతి రూ. 1,000/-**
**మూడవ బహుమతి రూ. 500/-**

కథల పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలు స్వీకరించబడవు.
2. 10, 12 అరఠావులకు మించిన పెద్ద కథలు స్వీకరించబడవు.
3. కథ తమ స్వీయ రచన అనీ, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతో పాటు పంపాలి.
4. కలం పేరు కాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
5. పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. సాంపులు అంటించిన కవర్లు కథతోపాటు పంప నవసరం లేదు.
6. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, 1982 దుర్మతి సంక్రాంతి కథల పోటీకి" అని కవరు మీద స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా కథలను ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక సంపాదకవర్గం నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7. బహుమతి పొందిన కథలూ, వాటి వివరాలు సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము. బహుమతికి ఎన్నుకున్న కథలేగాక ప్రచురణకు యోగ్యమైనవని భావించిన కథలు కూడా ఎన్నుకుని వీలు వెంబడిని ప్రచురిస్తాము

**కథలు చేరవలసిన ఆఖరు తేదీ 30 నవంబర్ 1981.**

ఎడిటర్,

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్సు నెం. 712,
విజయవాడ-520 010 కి పంపాలి.

—ఎడిటర్

## స్వాతంత్ర్య జ్యోతి

ఇంగ్లండు రాచరికపు ఉక్కుకోటను
మీ శాంతి కిరణాలతో ఛేదింప
యత్నించిన
ఐర్లండు స్వాతంత్ర్య ఉదయ
భానులారా!
అప్పుడే పడమటి కొండలలో
వాలిపోయారా!
అయినా మీరు వెలిగించిన
ఈ స్వాతంత్ర్య జ్యోతికి
మీ స్మృతులే ఆజ్యాలు
అందుకోండి నా జోహారు.

('మేజ్ జైలులో మరణించిన ఐర్లండు అమరవీరులకు స్మృతి చిహ్నంగా)

—విజయ్

సారి మందలిస్తే. బిక్కు బిక్కుమని చూస్తూ "సారీ.. మమ్మీ" అనేది. వాళ్ల నెల వులకొచ్చి నాలుగు నెలలుండిపోయారు. 'ఆంటీ' 'ఆంటీ' అంటూ నా కొంగు చుట్టుకు తిరిగేది నా చుట్టూ. ఇక్కడున్న నాలుగునెలల్లో తెలుగు పాటలూ, పద్యాలూ అన్నీ నేర్చుకుంది మంజరి. ట్యూషన్ పెట్టించి తెలుగు నేర్పించింది శాలిని. ఇక్కడినుంచి వెళుతూన్నప్పుడు, ఒకటవ తరగతినుంచి, పదవతరగతివరకూ తెలుగుపుస్తకాలు, అర్థ తాత్పర్యాలతో సహా కలవి కొని తీసికెళ్ళింది. అక్కడ తను నేర్పిస్తూ వొచ్చింది. ఆ తరవాత [illegible]దాపు పదేళ్ళు వాళ్ళు ఇండియాకిరాలేదు"

మంత్రముగ్ధలా వింటోంది చిత్ర. [illegible]మ్మలేని నిజాన్ని మాధురి చిత్ర ముఖ [illegible]వళికలను గమనిస్తూనే వుంది. ఎందుకు [illegible]చెబుతున్నానా అని ఒకపక్క బాధగావుంది పోనీ ఆపేద్దామా అంటే చిత్ర ఒదిలి పెట్టేట్టు లేదు! అని మాధురి ఆలోచించే లోగా, "ఊ!.... తరవాత" అంది ఆదుర్దాగా. తొందరగా చెప్పమన్నట్టు చిత్ర.

"తరవాతేముందీ.... మళ్ళీ వాళ్ళు ఇండియా కొచ్చేసరికి మంజరికి కాలేజీ వయస్సొచ్చింది. ఇక్కడ ఇంటర్‌లో చేరింది. అది బి.ఏ.లో వున్నప్పుడుకదూ, మీతో పరిచయమైంది?" అంది మాధురి.


అవునన్నట్టు తలూపింది చిత్ర

ఇద్దరిమధ్యా కొన్నిక్షణాలు మౌనంగా

## గాథావళి :

### ఉపోద్ఘాతం!

1957లో ప్రసిద్ధ కవి, విమర్శకుడు శ్రీ 'సంపత్' (శంఖవరం రాఘవాచారిగారు. ఇప్పుడు కీర్తిశేషులు) కడప ప్రభుత్వ కళాశాలలో తెలుగు డిపార్టుమెంట్ హెడ్‌గా పనిచేసేటప్పుడు ఒక రోజు తెలుగుభాషా సమితి పక్షాన ఒక వక్తను పిలిపించి ఉపన్యాసం పెట్టించారు. ఆ కాలేజీకంతటికీ ఒక్కడే ఒకడు సంస్కృత విద్యార్థి ఉండేవాడు పి. యు. సి. క్లాసులో. ఆ ఒక్కడికీ పాఠం చెప్పడానికి ఒక లేడీ లెక్చరర్ ఉండేవారు.



సంస్కృతంలో విద్యార్థి ఒకడే అయినా సంస్కృత భాషా దినోత్సవం వైభవంగా జరప నిశ్చయించారు సంపత్ గారు. కడప వాస్తవ్యులు, 'సరస్వతీ పుత్ర' శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులని కాళిదాసు 'శాకుంతలం'పై ప్రసంగించ వలసిందని ఆహ్వానించారు.

పుట్టపర్తివారంటే-ముఖ్యంగా కడప ప్రాంతంలో వారందరికీ గొప్ప భక్తి ప్రపత్తులు. 'శాకుంతలం'పై వారి ప్రసంగం వినడానికి కాలేజీ విద్యార్థులూ, అధ్యాపకులేకాక వందలాదిమంది ఊళ్ళోవారుకూడా వచ్చారు. శ్రీ నారాయణాచార్యులు అనర్గళంగా రెండుగంటలసేపు ప్రసంగించి, టైమ్ చూసుకుని, చాలాసేపయిందని గుర్తించి ఉపన్యాసం ముగించి కూర్చున్నారు.

అధ్యక్షులు శ్రీ 'సంపత్' లేచి "మా నారాయణ ఈ రోజు మాట్లాడినంత అద్భుతంగా ఇదివరకెన్నడూ మాట్లాడటం నే నెరగను. ఇవాళ్టి ప్రసంగం చాల అపూర్వమైనది. కాళిదాసుగురించి ఉపోద్ఘాతం మాత్రమే అయింది ఈ వేళ. 'శాకుంతలం'మీద మాట్లాడటానికి మరోమారు సభ పెట్టుకుని ఆహ్వానిద్దాం" అన్నారు.

— 'కనక్‌ప్రవాసి'

దొర్లిపోయాయి. చిత్ర ఏమాలోచిస్తోందో మాధురికి తెలుసు! కానీ తనేం చెయ్యగలదు? అందుకనే ఇన్నాళ్ళూ ఈ విషయం చెప్పకుండా రహస్యంగా దాచింది. కానీ ఈ రోజున ఆ రహస్యం దాగలేదు సంతోషం, గుండెదాటి పొంగుకొస్తుంటే, నిజం కూడా యిక దాగలేక మనసు సంకెళ్ళు తెంపుకొచ్చేసింది. నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ మాధురి అడిగింది. "ఏమిటాలోచిస్తున్నావ్? సారీ! నీ మనసు కష్టపెట్టానా?" అని. "అబ్బే! అదేం లేదు" అంది అదోలా చిత్ర.

"ఇక నే వెళతానే" అంటూ లేచింది మాధురి. మాధురికి తోచనప్పుడల్లా పరుగెత్తుకొచ్చేస్తుంది. నాలుగు మాటలు మాట్లాడి చటుక్కున వెళ్ళిపోతుంది.

"సరే" అంటూ గేటుదాకా వెళ్ళి సాగనంపి వచ్చింది చిత్ర. మనసు గజిబిజిగా వుంది. తల దిమ్మెక్కినట్టుంటే వెళ్ళి మంచంమీద పడుకుంది. మనసుమాత్రం ఎటో వెళుతోంది కాలాన్ని చీల్చుకుంటూ గతంలోకి....ఆరోజు....నేను....నేను...




ఏదో నణుగుతూ, మాట్లాడింది మనసు. నాకు.. నాకు....ఏం జరిగింది? జ్ఞాపకం తెచ్చుకుంటోంది చిత్ర.

* * *

అవి తనకి పెళ్ళయిన కొత్తరోజులు. అందరిలాగా, ఏడాది తిరగకుండా తనూ పాపనెత్తుకోవాలనీ, తనూ, శ్రీనివాసూ, ఆ పాపతో వూసులాడుకుంటూ మురిసిపోవాలనీ ఎన్నో కలలు కంది. శ్రీనివాసుకి పిల్లలంటే చాల ఇష్టం. ఎవరి పిల్లల్ని చూసినా, అతను లాలిస్తూ ముద్దులాడడం చూస్తే చిత్రకి ఒళ్ళు పులకరించేది. తమ స్వంత పాపని. ఇంకా ఎంత ముద్దు చేస్తారో, అని లోలోనమురిసిపోయేది. కానీ వారి జీవితంలో ఆ రోజు యింతవరకూ రాలేదు. పెళ్ళయ్యాక ఒక రెండు మూడేళ్ళు 'పుడతారేమో, పుడతారేమో' నన్న ఆశతో ఊరుకున్నారు. కానీ, ఒక రోజు ఇక ఆ మూగవేదన భరించలేక డాక్టరు దగ్గరి కెళ్ళారు. ఫలితం శూన్యం! ఎవరెక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్ళేరు. ఊహూఁ! "ఏమండీ ఎవరినైనా పెంచుకుందామండి" అంది తను. "ఎవరి పిల్లల్ని ఎవరిస్తారు చిత్రా, నీ పిచ్చిగానీ! నన్నే ఓ పిల్లాడిలా చూసుకోరాదూ!" పకపకా నవ్వాడు. ఆ నవ్వు వెనకాల గుండె ఎంత కాలిపోతోందో తనకి తెలుసు."మాచెల్లి శ్రీప్రియ నడుగుతాను. తనకి స్మిత, శిల్ప, హరిణి ముగ్గురూ ఆడపిల్లలేగా! ఒకర్ని మనకిమ్మని అడుగుతాను" అంది.మళ్ళీ పెద్దగా నవ్వారాయన. ఆ నవ్వుకి నాకు కోపం వొచ్చింది. అది చూసి "సరే! అడిగి చూడు" అన్నారు. ఆ రోజు శ్రీప్రియ చెప్పిన జవాబు నా చెవుల్లో యింకా రింగు మంటోంది. "అక్కా! చెట్టుకి కాయ భారమా, తల్లికి పిల్ల భారమా" అని యెంతమంది పిల్లలున్నా, ఏ తల్లీ మరీ అధ్వాన్నపు పరిస్థితిలో తప్ప, తన పిల్లని మరొకళ్ళకి పెంపకాని కివ్వదు." తనుతెల్లబోయింది. మరిది శ్రీకాంత్ నడిగింది. రాజానైనా, మేనకనైనా యిమ్మని. ఊహూఁ....వాళ్లు మాట్లాడలేదు. తమ్ముడు శశిధర్ నడిగింది మీనానైనా, బేబీనైనా ఇమ్మని. సమాధానం రాలేదు. పిన్నికొడుకు మోహన్ నడిగింది వేణూనైనా, షీలానైనా, చింటూనైనా ఇమ్మని. కాదన్నారు. కళ్ళనీళ్ళ పర్యంతమైన తనని చూసి ఆయన మళ్ళీ నవ్వారు. నాలో ఏదో పట్టుదల, ఉడుకుమోతుతనమూ చోటుచేసుకున్నాయి. కనబడ్డవాళ్ళనల్లా అడగడం మొదలెట్టాను.

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగులజపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించె శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
(A. J) SONEPAT-131001.



డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వెద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010



## మీకు బేబి / బాబు కావాలా




ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
తెనాలి-2. విజయవాడ-3.


అయితే మా కులంవాళ్ళనే సుమా! అది చూసి ఒకరోజు ఆయనన్నారు, అనాథ శరణాలయంనుంచి పాపని తెచ్చి పెంచుదామని. "ఛీ! అన్నాను అసహ్యంగా. ఆయన నావంక అదోలా చూశారు. "ఏ దొంగకి పుట్టిందో, ఏ పతితకి పుట్టిందో, ఏకులమో, ఏ గుణమో, వాళ్ళని తెచ్చి మనం పెంచితే, మన కొంపకేకిపోతారు." అన్నాను విసుగ్గా.

"చిత్రా! ఏ బిడ్డా, పుట్టగానే దుర్గుణాలలో పుట్టదు. పసిగుడ్డు మనసులో దైవం తప్ప- మరేమీ వుండదు. పాప పెరిగిన పరిసరాలను బట్టి, వాతావరణాన్నిబట్టి, వారి వారి గుణ గణాలు అభివృద్ధి చెందుతాయి. ఇక కులమతాలంటావా? మనిషి మనిషిలో ప్రవహించేది ఒకటే రక్తం! ఎముకలు, నరాలూ, రక్తం, చీమూ అన్నీ ఒకటే అయినప్పుడు, ఎందుకీ అంతరాలు? వాటికినేను విలువనివ్వను. తల్లితండ్రులున్న పిల్లల్ని తెచ్చి పెంచుతాం అంటూ ముందుకొచ్చేబదులు, దురదృష్టవశాత్తూ అనాథలయిన బిడ్డలకు తల్లితండ్రులమై నిలిచి పెంచితే, వారికో దారి చూపి బాగుచేసిన వాళ్ళమవుతాం. అలాచేసేమన్న తృప్తి మనకి సంతోషాన్నిస్తుంది. ఏమంటావ్?"

తనకు ఒళ్ళు గగుర్పొడిచింది! సంప్రదాయాలూ, ఆచారాలూ, మూఢ విశ్వాసాలమధ్య పెరిగిన తనకి, అతని మాటలు రుచించలేదు. పుట్టుకతోనే కొన్ని అలవాట్లు వంశపారం పర్యంగా వస్తాయని తన నమ్మకం, దొంగ కొడుకు దొంగే అవుతాడని తనభయం "వద్దు!.. వద్దు!.. ఎవ్వరూ, ఎవరి పిల్లల్నీ ఇవ్వకపోతే, ఇలాగే వుండిపోదాం- కానీ, ఏ చెత్తకుప్పలోనో, ఏ చెట్టుకిందో దొరికిన దరిద్రుల్ని మాత్రం దగ్గరకి తీసుకోలేను." పిచ్చిదానిలా అరిచింది. ఆయన ఆశ్చర్యపోయారు తన మాటలు విని. "ఏమిటలా చూస్తున్నారూ?" అడిగింది తను. "మనం, ఎవ్వరినీ పెంచుకోవద్దు" అన్నారు. ఆ మాటల్లో ఏదో దీనత్వం వినిపించకపోలేదు. అతని మొహంలోకి చూసింది. "నాకు నువ్వూ .... నీకు నేనూ ...." తన కళ్ళల్లోకిచూస్తూ తనని గుండెలకి హత్తుకున్నారు. భరించలేని హృదయ భారంతో వారి గుండెలమీద వాలిపోయిందితను. ఆలోచనలని తెంపుతూ బెల్ వినిపిస్తే తలుపు తీసింది చిత్ర.

"పోస్ట్" అన్న కేక విని పరుగెత్తు కెళ్ళింది.

"శుభలేఖ."

గబగబా విప్పి చూసింది. "మా పుత్రిక చి॥సౌ॥ మంజరిని చి॥ శ్రీధరన్‌కి ఇచ్చి, అక్టోబర్ పదవతేదీ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు, బాలాజీభవన్ హాలులో

ఇట్లు,
శాలినీ, రంగనాథ్.

మంజరి కళ్ళముందు కదిలింది. శాలినీ గుండెల్లో మెదిలింది. "శాలినిది, ఎంత విశాల హృదయం! తనలా సంకుచితంగా ఆలోచించలేదు. అందుకే, ఈ నాడు ఆనందంగా, తృప్తిగా, అన్నిటికన్నా ఎక్కువ గర్వంగా. కాంతిరేఖ ఆమె కళ్ళల్లో కనిపిస్తుంది. అందరూ శాలినిలా వుంటే, దేశంలో అనాథలే వుండరేమో!" ఆలోచిస్తూన్న చిత్ర, ఫోన్ మోగుతుంటే, అటుకేసి పరుగెత్తింది. "బేబీ!.... ఏం టిఫిన్ చేశావ్?.... నా కాకలేస్తోంది" అది శ్రీనివాస్ కంఠం.

"బాబూ! ఈ రోజు ఏమీ చెయ్యలేదు, బిస్కెట్లు పెడతానంతే" అంది చిత్ర.

"సరే! ఏం చేస్తాం! పది నిమిషాల్లో వొస్తున్నా!"

"సరే!" ఫోన్ పెట్టేసింది చిత్ర.

చిత్ర అతన్ని "బాబూ" అనిపిలుస్తూ, శ్రీనివాస్ ఆమెని "బేబీ" అని పిలుస్తూ ఒకర్నొకరు తృప్తి పరుచుకుంటున్నారు. ఆ పిలుపులోనే ఏదో ఆనందాన్ని అనుభవిస్తున్నారు. వారిని చూస్తూవుంటే, మండే కొవ్వొత్తి జ్ఞాపకం వస్తుంది! తాను కాలిపోతూ, ఎదుటివారికి వెలుగునిచ్చే బుద్ధి- తాను కరిగిపోతూ, ఎదుటివారికి కాంతినిచ్చే స్వభావం- త్యాగం ఎంత గొప్పది!

ఫోన్ పెట్టేసి నాకేసి చూసిన అక్కయ్య ఉలిక్కిపడింది. "నీ సంగతే మరిచిపోయానే చిత్రా మాటల్లో పడి! సారీ! షాపింగ్ కెళదామని వచ్చావుకదూ ఉండు వచ్చేస్తా' అంటూ లోపలికెళ్ళిపోయింది.

"ఆ!... ఆ?.... ఆగు ... మీ బావొస్తాడిప్పుడు. ఆయనకి కాఫీ యివ్వొద్దూ" అన్నాను నవ్వుతూ.

"అవునే!" అంది దీనంగా, నన్ను అంతసేపూ కూర్చోబెట్టానన్న బాధతో.

"పోన్లే అక్కా! రేపెళదాంలే, ఇంకా దీపావళికి బోలెడంత టైముందిగా!" అంటూ లేచాను నేను.

"ఉండు కాఫీ తాగి వెళదువుగాని" అంటూ రెండు నిమిషాల్లో కాఫీ చేసి పట్టుకొచ్చింది.

ఏవేవో ఆలోచనలు మనసు చుట్టూ ముసురుతూంటే "మళ్ళీ జన్మలోనైనా అక్కయ్య కడుపునిండా కనాలి" అని మనసులోనే కోరుకుంటూ మాట్లాడకుండా కాఫీతాగి బయల్దేరాను అక్కయ్యకి 'బై' 'బై' చెప్పి.